పెన్ పవర్
ప్రకాశం




# సమస్యలపై దృష్టి సారించరూ..!





**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 22**

మండలంలో చట్టపరమైన సమస్యలు అనేకం ఉన్నాయి. ఆయా సమస్యలపై స్థానిక ఎస్ఐ దృష్టి సారించాల్సిన అవసరముంది. మండలంలో ప్రభుత్వం అధికారికంగా వలేటివారిపాలెం, పోకూరు, కలవళ్ళ గ్రామాల్లో మద్యం షాపులను నిర్వహిస్తోంది. అనధికారికంగా బెల్టుషాపుల ద్వారా దాదాపు అన్ని గ్రామాల్లోనూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ వ్యాపారం అంతా అధికారులకు తెలిసే జరుగుతుంది. ఈ షాపుల దగ్గర సిట్టింగ్ కు అవకాశం లేకపోయినా. నెల మామూళ్ళు కు అలవాటు పడిన అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. వలేటివారిపాలెం, పోకూరు ప్రధాన సెంటర్లలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయి. పోకూరులో ప్రధాన రహదారి జెడ్పి ఉన్నత పాఠశాల ఉంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రధాన సెంటరులో బస్సు దిగి. అక్కడ నుంచి పాఠశాల వరకు నడిచి వెళ్లాల్సి ఉంది. ఆ మార్గంలో ఉన్న దుకాణాలలో అనధికారికంగా మద్యం విక్రయిస్తుండటంతో మందుబాబులతో రద్దీగా ఉంటుంది. దీంతో ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. స్థానిక వలేటివారిపాలెం లో సెంటర్ లోనూ దాబా పేరుతో మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు . అయినా స్థానిక పోలీసులకు మాత్రం ఇవేవీ పట్టడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అమ్మ పాలెం , కాకర్ల పాలెం, పోలినేని చెరువు, చుండి, కూనిపాలెం తదితర గ్రామాల శివార్లలో కోడిపందాలు, పేకాట శిబిరాలు సైతం గ్రామాల్లో జరుగుతున్నాయి . ఎదైనా సమస్యలు చెప్పుకునేందుకు పోలీస్ స్టేషన్కు వెళ్లినవారిని స్టేషన్ లో ఎస్సైతో పాటు సిబ్బంది చులకనా గా చూస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కువగా రాజీలు చేసి పంపిస్తుంటారనేది బహిరంగ రహస్యమే. కేసులు నమోదు చేసినా ఆ వివరాలు గోప్యంగానే ఉంచుతారు. మీడియా వివరాలు అడిగినప్పటికీ చెప్పేందుకు నిరాకరించిన ఘటనలున్నాయి. దీంతో ఇక్కడ పారదర్శకత లోపి స్తోంది. పోలీసుల పనితీరుపై విమర్శలు పెరుగుతున్నాయి. ఇటీవల ఓ కేసు విషయంలో తప్పుడు సమాచారంతో మినిమం విచారణ లేకుండా కేసు నమోదు చేసి కొందరిని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేశారు . ఉన్నతాధికారుల ఆదేశాలను కూడా పక్కన పెట్టి ఎవరు చెప్పినా వినేది లేదని , ఆయన వ్యవహారశైలి 'దూకుడు'గానే ఉందని ప్రజల నుంచి విమర్శలున్నాయి. ఎస్ఐ పనితీరుపై సిఐతో పాటు డిఎస్పీకు తెలిపినప్పటికీ చర్యలు శూన్యంగానే ఉన్నాయి. వలేటివారిపాలెం మండలంలో ఉన్న సమస్యలపై కాస్త ఉన్నతాధికారులు దృష్టి సారించి, సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ఆక్రమణలకు పాల్పడితే...

# సహించేదే లేదు...

### మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి





**పొదిలి, పెన్ పవర్, జూన్ 22**

పొదిలి నగర పంచాయతీ పరిధిలో ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే, సహించేదే లేదని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి హెచ్చరించారు పొదిలి పట్టణ శివారులోని ఒంగోలు రోడ్డులో విలువైన వక్ఫ్ బోర్డుకు చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకొని, రోడ్డు నిర్మించారని తెలుసుకున్న కమిషనర్ నారాయణరెడ్డి ఆదివారం నాడు అక్కడికి వెళ్లి అక్రమంగా వేసిన రోడ్డును జెసిబి తో చెరిపివేశారు అలాగే అక్కడ తాత్కాలికంగా వేసిన నిర్మాణాలను కూడా కమిషనర్ నారాయణరెడ్డి స్వయంగా తొలగింప చేశారు అనంతరం పొదిలి పాత బస్టాండు సెంటర్ లో ని బస్సు షెల్టర్ లో ప్రయాణికులు కూర్చునేందుకు 35 వేల రూపాయల వ్యయంతో పట్టణానికి చెందిన వ్యాపారి కొండవీటి కాంతారావు 10 సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయగా, కమిషనర్ నారాయణరెడ్డి వ్యాపారి కాంతారావును ప్రత్యేకంగా అభినందించారు కాంతారావు లాంటి దానగుణం కలిగిన వ్యక్తుల వల్ల సమాజం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని కమిషనర్ నారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు అలాగే పట్టణంలోని పలు వీధుల్లో పర్యటించిన నారాయణరెడ్డి పారిశుద్ధపు పనులను పర్యవేక్షించి, సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ నారాయణరెడ్డి తోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు కూడా పాల్గొన్నారు.

# నిరుపయోగంగా, అలంకారప్రాయంగా ఉంటున్న ఓవర్ హెడ్ ట్యాంకులు

### సక్రమంగా నీటి సరఫరాకు నోచుకోక ఇబ్బందులు పడుతున్న ప్రజలు.

### ఓవర్ హెడ్ ట్యాంకులను వాడుకలోని తెచ్చేందుకు ఉత్సాహం చూపని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 22**

కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో గతంలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులు నిరుపయోగంగా మారి అలంకారంగా ఉంటున్నాయి. దీనితో ప్రజలు సక్రమంగా నీటి సరఫరాకు నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎన్నికై దేశ ప్రధానమంత్రిగా పనిచేసిన కాలంలో కొమరోలు మండలంలోని దాదాపు అన్ని గ్రామపంచాయతీల కేంద్రాలలో ఓవర్ లడ్డు ట్యాంకులను నిర్మించారు. ఆ మేరకు కొమరోలు పట్టణంలోని వీధులకు నీటి సరఫరా గతంలో రెండు ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించారు. ఆరె మరాఠీ కాలనీలో ఒకటి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మరొక ట్యాంకును నిర్మించారు. ఇక కొమరోలు పంచాయతీలోని గోపాని పల్లి గ్రామానికి నీరు సరఫరా చేసేందుకు పోలీస్ స్టేషన్ సమీపంలో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించారు. సదరు ట్యాంకుకు ఇస్లాంపేటలోని గుట్ట సమీపంలో గల మోటార్ నుంచి నీరు సరఫరా చేసేందుకు పైపులైన్ ఏర్పాటు చేశారు. అలాగే అల్లినగరం గ్రామంలో మరొక ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించారు అయితే ఆ గ్రామంలోని ట్యాంకు కొంతకాలంగా పనిచేస్తున్నది. కొమరోలు పట్టణంలోని ఆరే మరాఠీ కాలనీలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ మాత్రమే సక్రమంగా పనిచేస్తూ పట్టణంలోని కొన్ని వీధులకు మాత్రం నీటి సరఫరా చేస్తున్నది. ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ట్యాంకు గత ఐదారు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంటున్నది. సమీపంలోని బోరు వేసి మోటారు బిగించారు. ఆ మేరకు ప్రారంభంలో కొన్ని రోజులపాటు నీటిని ఓవర్ హెడ్ ట్యాంకుకు ఎక్కించి పలు వీధులకు నీరు సరఫరా చేశారు. ఆ తర్వాత ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా మారింది. దీనితో కొన్ని వీధుల ప్రజలు కేవలం విద్యుత్ సరఫరా ఉన్నప్పుడు మాత్రమే విద్యుత్ మోటార్ల నుంచి వస్తున్న నీటిని పొందవలసి వస్తున్నది .ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా మారటానికి గల కారణాలను ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు అన్వేషించలేకపోతున్నారు. కొంతకాలం ట్యాంకుకు ఏర్పాటు చేసిన నిచ్చెన సక్రమంగా లేకపోవడం వల్ల క్లోరినేషన్కు, క్లీనింగ్ కు ఇబ్బంది కలిగి ట్యాంకుకు నీరు ఎక్కించలేకపోతున్నట్లుగా అధికారులు అప్పట్లో చెప్పారు. మరికొందరు అధికారులు ట్యాంకుకు లీకులు ఏర్పడ్డాయని దీనితో నీరెక్కిస్తే ట్యాంక్ పగిలి ప్రమాదం కలిగిస్తుందని చెబుతూ వచ్చారు. అయితే ట్యాంకు నిరుపయోగంగా మారటానికి గల ఖచ్చితమైన కారణాలను ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు చెప్పలేకపోతున్నారు.అలాగే గోపాన్ని పల్లి గ్రామానికి నీరు సరఫరా చేసేందుకు పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన ఓవర్ హెడ్ ట్యాంకు కూడా గతంలో కొంతకాలం పాటు పని చేసింది. ఆ తరువాత అది గత ఆరేడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంటూ వస్తున్నది. అందుకు గల కారణాలను కూడా ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు అన్వేషించలేకపోతున్నారు. అలాగే నల్లగుంట్ల గ్రామం లో ఏర్పాటుచేసిన ఓవర్ హెడ్ ట్యాంక్ కూడా గత దశాబ్ద కాలంగా నిరుపయోగంగా ఉంటున్నది. రెడ్డిచర్లలో ఏర్పాటుచేసిన ఓవర్ హెడ్ ట్యాంకు ప్రారంభంలో కొంతకాలం పనిచేసిందని, అయితే తక్కువ లోతులో బోరు వేసి మోటార్ బిగించడం వల్ల సమృద్ధిగా నీరు రాకపోవటంతో నీరు ట్యాంకుకు ఎక్కలేదని ఆ గ్రామస్తులు చెప్పారు .ఆ తరువాత ఆ ట్యాంకు గురించి ఎవరు పట్టించుకోకపోవడంతో ట్యాంకు కొరకు ఏర్పాటు చేసిన బోరు, మోటారు ,పంపింగ్ హౌస్, శిథిలావస్థకు చేరాయని ఆ గ్రామస్తులు తెలిపారు. అలాగే కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో గతంలో ఏర్పాటు చేసిన ఓవర్ ట్యాంకులు నిరుపయోగంగా మారడంతో ప్రజలు నీటి సరఫరాకు నోచుకోగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఓవర్ హెడ్ ట్యాంకులు నిరుపయోగంగా మారుటకు గల కారణాలను అన్వేషించి వాటిని వాడుకలోనికి తెచ్చి తమకు సక్రమంగా నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కోడి పందాల స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

### 9 మంది అరెస్టు



**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 22**

కొనకనమిట్ల మండలంలోని వాగుమడుగు గ్రామంలో నిషేధితంగా కొనసాగుతున్న కోడి పందాల స్థావరంపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు.గ్రామ శివారులో గుట్టుగా నిర్వహిస్తున్న ఈ పందాలలో 9 మంది పాల్గొంటుండగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఎస్.ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు కోడి పందాలు ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.35870 నగదు అలాగే 6 ద్విచక్ర వాహనాలు,2 పందెం కోళ్ళు,8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలియచేసారు.పందాల నిర్వహనతో పాటు జూదంలో పాల్గొన్న 9 మందిని అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఐ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..నిషేధితమైన కోడి పందాల నిర్వహణను సహించబోమని,ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాలలో శాంతి భద్రతలకి భంగం కలిగించే ఈ రకమైన ఆటలను పూర్తిగా అణచివేసేందుకు పోలీసు విభాగం సిద్ధంగా ఉందన్నారు.ప్రజలు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మూఢనమ్మకాల నిర్మూలనే జన విజ్ఞాన వేదిక లక్ష్యం

## జన విజ్ఞాన వేదిక జాతీయ గౌరవాధ్యక్షులు డాక్టర్ కొల్లా నాగేశ్వరావు






**పామూరు, పెన్ పవర్, జూన్22.**

జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా 18వ మహాసభలు పట్టణంలోని మయూరి ఫంక్షన్ హాల్ నందు షేక్ నాయబ్ రసూల్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ మహాసభల సందర్భంగా ముందుగా జాతీయ జెండాను సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా జన విజ్ఞాన వేదిక జాతీయ గౌరవాధ్యక్షులు డాక్టర్ కొల్లా నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొల్లా నాగేశ్వరావు మాట్లాడుతూ సమాజంలో సైన్స్ ,టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ ఉన్నప్పటికీ మూఢనమ్మకాలు మాత్రం తగ్గటం లేదని, ఉన్నత విద్యావంతులు కూడా మూఢనమ్మకాలు నమ్ముతున్నారని, సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాలని ఆయన అన్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. మహాసభల్లో యోహాన్ ప్రదర్శించిన మ్యాజిక్ పిల్లలను ఎంతగానో ఆకర్షించింది. మహాసభల్లో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలని, ప్రకాశం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, యూనివర్సిటీలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేసి, నిధులు మంజూరు చేయాలని తీర్మానాలు ప్రవేశపెట్టారు. అనంతరం 15 మందితో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె వి వి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే. శ్రీనివాసులు, జె.వి.వి. రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లా మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవాధ్యక్షులు జేసిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ గద్దె ఏడుకొండలు, శ్రీమతి సుజాత పాని గ్రహి, జె వి వి రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజూరు భాష షేక్. నాయబ్ రసూల్, గోవిందయ్య, చంద్ర శేఖర్, టి వెంకటేశ్వర్లు, పి సిద్దయ్య, రసూల్, కొమ్మిరెడ్డి కొండమ్మ, ధనుంజయ, మీనా, మధు ఫణి, డా. కె టి సి పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



గ్రంధాలయం శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం చదవటం మాకిష్టంఅనే కార్యక్రమంలో భాగముగా నేడు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు ఈ చిత్రలేఖనం పోటీలను విశ్రాంత ఉపాధ్యాయులు గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బి.. రామిరెడ్డి హాజరై పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ చిత్రలేఖనం పోటీలువిద్యార్ధులకు తమ సృజనాత్మకతను వెలికితీసి వారి నైపుణ్యాలను పెం పొందించడానికి ఒక అద్భుతమైన మార్గం అన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు. ఏ పోటీ పరిక్షలోనైన ప్రతి విద్యార్థి పాల్గొని తనలోని ప్రతిభను పరీక్షించుకోవాలన్నారు. అప్పుడే పోటీ పరీక్షల పట్ల అవగహన పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ను పోటీ పరీక్షలకు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్. ప్రసన్నకుమారి గ్రంధాలయ అభివృద్ధి కమిటి కార్యదర్శి ఎస్ డి ఫరూఖ్ తది తరులు పాల్గొన్నారు.

# నూర్జహాన్ బేగంను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 22**

పొదిలి పట్టణ వైసీపీ నాయకురాలు షేక్ నూర్జహాన్ బేగం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు శస్త్ర చికిత్స చేయించుకొని కనిగిరిలోని ఆమె తల్లిదండ్రుల గృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈవిషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆదివారం నూర్జహాన్ బేగంను పరామర్శించారు. ఈసందర్భంగా నూర్జహాన్ బేగం ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమెకు సూచించారు. గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు వెంట వైసీపీ నాయకులు గొలమారి చెన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ కృషి అభినందనీయం

## గూడంశెట్టి రవికుమార్



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 22**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా కృషి అభినందనీయమని చంద్రశేఖరపురం మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రణాళికను రూపొందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలుపరిచే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2024-2025 సమగ్ర అభివృద్ధి నివేదిక ప్రకారం ఏడాదిలో దాదాపు 1,312 కిలోమీటర్ల తారు రోడ్లు, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఉపాధి హామీ పథకం లో మెటీరియల్ నిధులతో సిమెంట్ రోడ్లు, వ్యవసాయ నీటి కుంటలు, గోకులాలు, పశువుల నీటి తొట్టెలు, కూలీలకు ఉపాధి హామీ పనులు, వ్యవసాయం విద్య వైద్యం ఉపాధి రంగాల్లో మార్పులు కోసం స్పష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించడమే కాకుండా అమలుపరుస్తున్నారని తెలిపారు ప్రతి పల్లెలో ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరాలన్న లక్ష్యంతో పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారని తెలిపారు యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

# 24న వై.యస్.షర్మిల ఒంగోలు పర్యటన

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా వెల్లడి




**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 22**

ఈనెల 24వ తేదీన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి ఒంగోలులో పర్యటిస్తారని, పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ప్రకాశం జిల్లాకు ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు చేరుకుంటారని, సంఘమిత్ర వద్ద ఘన స్వాగతం పలికి పాటిబండ్ల గోపాలస్వామి కళ్యాణ మండపంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆమె పాల్గొంటారని అన్నారు. అధ్యక్షురాలు పర్యటన సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లాలో ఉన్నటువంటి అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు పూనుకుంటామని వారు తెలిపారు. వివిధ నియోజకవర్గాలలో ఉన్నటువంటి సమస్యలతో పాటుగా పార్టీ సంస్థాగత నిర్మాణం కూడా ఏర్పాటుకు సంబంధించి ఈ సమావేశంలో చర్చిస్తామని, అందుకోసం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపతి సతీష్, గోరంట్ల కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి, ప్రసన్నకుమార్, రసూల్ పాల్గొన్నారు.


# సత్య మాంబ దేవికి మహిళలు నైవేద్యాలు సమర్పణ

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 22:**

ఆషాడ మాసం ఆదివారం కావడంతో శ్రీ కోట సత్యమంబా దేవిమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కోటా సత్యమంబాదేవిని ప్రత్యేక అలంకరణలోభక్తులకు దర్శనం ఇచ్చారు. బేస్తవారిపేట మండలం గొట్లమిళ్ళ గ్రామంలో ఉన్న సత్యమంబాదేవి ఆలయానికి భక్తులు భారీగా చేరుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం ఆదివారం కావడంతో మహిళలు ఆలయానికి భారీగా తరలివచ్చి అమ్మవారిని నైవేద్యాలు సమర్పించారు.మొక్కుబడుతున్నటువంటి భక్తులు అమ్మవారికి కుంకుమ ఎద్దుల బండ్లు కట్టి మేళతాళలతో ఊరేగింపుగా వచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు.దేవస్థాన కమిటీ సభ్యులు రమణ స్వామి ఆధ్వర్యంలో శ్రీనివాసులు,వెంగళరావు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆషాడంలో మొక్కుబడి ఉన్నటువంటి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దర్శించుకునేందుకు కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు,గిద్దలూరు మండల ప్రజలతోపాటు మార్కాపురం మరియు నంద్యాల నుండి భారీగా భక్తులు తరలించారు.భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.



# గంగమ్మ తల్లికి ఘనంగా నెలపొంగళ్ళ వేడుకలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 22**

చంద్రశేఖరపురం పట్టణంలోని దర్శి గుంటపేట రోడ్డులో వెలసిన పుణ్యక్షేత్రమైన శ్రీ గంగమ్మ తల్లికి ఘనంగా నెల పొంగళ్ళ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు ఏర్పాట్లు చేసుకొని,అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి మంగళ వాయిద్యాల మధ్య గంగమ్మ తల్లికి పొంగళ్లను నైవేద్యంగా సమర్పించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం అర్చకులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు నెలపొంగళ్ళ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సమన్వయముతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# జగన్ పద్ధతి మార్చుకో

## - జనసేన ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్

**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 22**

ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా వైసీపీ పద్ధతి మారలేదాని, ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం దారుణమని జనసేన ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ అన్నారు. సీఎం జగన్ పల్నాడు రెంటపాళ్ల గ్రామ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ప్రదర్శించిన ఫ్లెక్సీలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటువంటి కార్యకర్తలను మందలించకుండా ప్రోత్సహించడం తగదని అన్నారు. వైసిపి



సైకోలను తయారు చేసే ఫ్యాక్టరీగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ఇటువంటి చర్యలను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పుష్ప సినిమా డైలాగులను ఫ్లకార్డులపై జగన్ వస్తాడు..అంతుచూస్తాడు అంటూ ఫ్లకార్డులు ప్రదర్శించడమే కాకుండా గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్లు నరుకుతం ఒక్కొక్కడిని అంటూ జగన్ ఫోటోలతో ఉన్న ఫ్లకార్డులు ప్రదర్శించడం వారి ఉన్మాద రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా హుందాతనంగా రాజకీయాలు చేయాలని ఒక ప్రకటనలో హితువు పలికారు.

# శ్రీనారాయణ స్వామి దేవస్థానంలో పూజలు







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 22**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం నందు స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయము స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేకొత్సవం భక్తిశ్రద్ధలతో సాగింది ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామికి అభిషేకాలు నిర్వహించారు అనంతరం స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం తదుపరి మహా నైవేద్యాంతో ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మొక్కులు తీర్చుకునేందుకు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి పూజలు అందించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు దేవస్థానంలో భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, ముడుమాల నారాయణరెడ్డి,భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్రాన్ని ప్రారంభించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే ఏలూరి

**- గత ఐదేళ్లలో రాష్ట్రంలో క్రీడారంగం నిర్వీర్యం**
**-కూటమి ఏర్పడిన ఏడాదిలోనే యుద్ధప్రాతిపదికన క్రీడాభివృద్ధికి శ్రీకారం.**
**-సొంత నిధులతో సాంబన్న అత్యాధునిక జిమ్ చేయడం రాష్ట్రానికి ఆదర్శం.**
**-ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి మరో 25 లక్షలు**
**-కేవీకే అభివృద్ధికి శాప్ ఛైర్మన్ కృషి ప్రశంసనీయం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**
**-ఎప్పుడైనా రాష్ట్రంలో క్రీడలు అభివృద్ధి చెందాయంటే సీఎం చంద్రబాబే కారణం**
**-2029 నాటికి రాష్ట్రంలోని 132 క్రీడావికాస కేంద్రాలను పూర్తి చేస్తాం..**
**-ఎమ్మెల్యే సహకారంతో పర్చూరు క్రీడాకారుల పదేళ్ల కలను సాకారం చేశాం**
**-శాప్ ఛైర్మన్ రవినాయుడు**















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 22**

పర్చూరులోని ఎన్టీఆర్ క్రీడ వికాస కేంద్రాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు ఆదివారం క్రీడాకారుల హర్షద్వానాల మధ్య ప్రారంభించారు. గతంలో 2014 నుండి 2019 సంవత్సర కాలంలో టిడిపి ప్రభుత్వ హయాంలో 2.25 కోట్లరుపాయిలతో నిర్మించిన స్టేడియంను గత వైసిపి ప్రభుత్వంలో ప్రారంభానికి నోచుకోలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్టేడియం కు మరమ్మత్తులు నిర్వహించి క్రీడా స్టేడియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,శాప్ ఛైర్మన్ రవి నాయుడులకు ఘన స్వాగతం పలికారు. షటిల్ కోర్టును పంపించిన వారు కొద్దిసేపు షటిల్ ఆడి క్రీడాకారులను క్రీడాభిమానులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో యువతను గంజాయి డ్రగ్స్ ల కు బానిసలు చేశారని జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా వికాస కేంద్రాలు నిరుపయోగంగా మారాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పోర్ట్ కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబు కే దక్కుతుందన్నారు.2029 నాటికి ఎపి వ్యాప్తంగా 132 ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి పాఠశాలలో 30 వేల తో క్రీడా సామాగ్రి అందజేస్తామన్నారు.ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు పర్చూరు స్టేడియం అభివృద్ధికి మరో 25 లక్షలు మంజూరు చేస్తామని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజల కోసం లక్షలు వెచ్చించి అత్యాధునిక జిమ్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

**మూర్ఖపు ఆలోచనలతో అభివృద్ధికి నోచుకోలేదు... ఎమ్మెల్యే ఏలూరి**

వైసీపీ మూర్ఖపు ఆలోచనలతో నిర్మాణం పూర్తయిన ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం ప్రారంభోత్సవానికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రీడాకారుల క్రీడాభిమానుల కోరిక మేరకు రెండు కోట్ల 25 లక్షలతో పర్చూరు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాన్ని నిర్మాణం చేశామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మొదలుపెట్టిందని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఆలోచనతో మిగిలిన పనులు పూర్తి చేయకుండా ప్రారంభించలేదని మండిపడ్డారు. 100కు పైగా క్రీడా వికాస కేంద్రాలు మూలన పడ్డాయని పేర్కొన్నారు. పలమార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రవి నాయుడు చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే దీనిని పూర్తి చేయాలని కోరామని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రజలను ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంచాలని లక్ష్యంతో చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.దీనిలో భాగంగానే అంతర్జాతీయ యోగా డే ని అత్యంత ఘనంగా నిర్వహించారని తెలిపారు. భవిష్యత్తులో చిన్నగంజాం మార్టూరు ఇంకొల్లు మండలం కేంద్రాలలో స్టేడియలు ఏర్పాటు చేయాలని కోరమన్నారు. అనేకమంది క్రీడాకారులు నైపుణ్యంతో ఉన్నారని ఈ ప్రభుత్వం క్రీడలను ప్రోత్స ఇస్తుందన్నారు. వై ఆర్ ఐ స్కూలు యాజమాన్యం ఈ స్టేడియానికి స్థలాన్ని ఇచ్చారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలల్లో స్పోర్ట్స్ సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం తమ దశాబ్దాల కల అని పర్చూరు ప్రాంతంలో ఇండోర్ స్టేడియం లేకపోవడంతో తాము ఇబ్బందులు పడ్డారని తమ సమస్యను పట్టించుకోని ఇండోర్ స్టేడియంలో బాగు చేసి ప్రారంభోత్సవం చేసిన షాప్ చైర్మన్, పర్చూరు ఎమ్మెల్యే లకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరిని చైర్మన్ రవి నాయుడు వెంకటేశ్వర స్వామి ప్రతిమ చేసి శాలువాతో సత్కరించారు. అలాగే పర్చూరు నియోజకవర్గ ప్రజలు తరఫున ఎమ్మెల్యే ఏలూరి శాప్ చైర్మన్ సత్కరించారు. తొలుత వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్డిఓ గ్లోరియా, తాసిల్దార్ బ్రహ్మయ్య, పార్టీ అధ్యక్షులు శంషుద్దీన్, నిర్వాహకులు తంగెళ్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న బిజెపి నేత కృష్ణారావు



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జూన్ 22**

ప్రమాదానికి గురై జీవనం సాగించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ కుటుంబానికి నిత్యావసర సరుకులు, కొంత నగదును బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివీ కృష్ణారావు బృందం అందజేసి మానవత్వం చాటుకున్నారు. మార్కాపురం పదోవార్డులో నివాసం ఉంటున్న జాజం.వనిత అనే మహిళ వంటపని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. అయితే ఇటీవల ఆమె రోడ్డు ప్రమాదంలో కాలు ఎముకలు విరిగాయి. ఆపరేషన్ అనంతరం ఆమె ఏ పని చేయడానికి వీలుకాక ఇంటిలోనే ఉండాల్సిన పరిస్థితి. కుటుంబం ఇబ్బందుల్లో ఉందని స్థానికులు కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన దాతల సహకారంతో బియ్యము నిత్యవసర సరుకులు, కొంత నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అమే కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కాశయ్య, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేసిన ఎస్ ఐ



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 22**

పుల్లల చెరువు వైఎస్ఆర్ సెంటర్ కూడలి వద్ద ఎస్ ఐ సంపత్ కుమార్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించి ధ్రువపత్రాలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠినంగా ఉన్నాయని అన్నారు.వాహనదారులు, లైసెన్స్,సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు.ఆయనవెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేడు జరిగే ఫీజు పోరు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**బుర్రా మధుసూదన్ యాదవ్**



**కందుకూరు పెన్ పవర్, జూన్ 22:**

వైసీపీ అనుబంధ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నేడు జరగనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో విద్యార్థి యువజనలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజు రియంబర్స్మెంట్ను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసింది. నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కల్లబొల్లి మాటలతో సంవత్సరకాలం కూటమి ప్రభుత్వం యువతను దగా చేసిందని విమర్శించారు. ఒకపక్క విద్యార్థులు ఫీజులు చెల్లించలేక కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేసి పరీక్షలకు విద్యార్థులను దూరం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించటం చేతగాక చేతులెత్తేసిన ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన నిరుద్యోగ భృతి ని కూడా అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. ఈనెల 23వ తారీఖున జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుంది అనంతరం కలెక్టర్లకు వినతి పత్రం అందజేసి ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరటం జరుగుతుందని ఈ కార్యక్రమంనకు కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

## గుంటూరు నగర కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం...కమిషనర్ పులి శ్రీనివాసులు..

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 21**

సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం



"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## యంగ్ స్టార్స్ హెల్పింగ్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్22**

బొల్లాపల్లి మండలం పలుకూరి రామాపురం గ్రామంలో యంగ్ స్టార్స్ హెల్పింగ్ హాట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద మైనారిటీ కుటుంబాలకు నెలకు సరిపడా రైస్ బ్యాగ్ తో కూడిన నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది. వారు కూలీ నాలి చేసుకునే నిరుపేదలు అలాంటి కుటుంబానికి సహాయం చేసినందుకు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ మాట్లాడుతూ పేద మైనార్టీ కుటుంబాలకు సేవాలాందించటం చాలా ఆనందాని ఇచ్చిందని, ఇలాంటి మరెన్నో మంచి కార్యక్రమాలు చేయుటకు మా ఫౌండేషన్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పెనుమాల వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాహుల్ నాయక్, జాయింట్ సెక్రటరీ మనోహర్ బాబు,ట్రెజరర్ విజయబాబు సభ్యులు పెనుమాల వెంకటరావు, అంబటి అంకారావు, పెండెం రత్నరాజు, ధూళిపాళ్ల శ్రీను పాల్గొన్నారు.

## ఈ నెల 23వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - మీకోసం నిర్వహిస్తాం

### -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,22:**

ఈ నెల 23వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన వారి ఆధ్వర్యంలో

# విజయవంతమైన డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలు !

### సేవ రంగంలో కళా రంగంలో ఆధ్యాత్మిక రంగంలో దూసుకుపోతున్న వాసవి క్లబ్

### పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ! ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 22**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలను అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత కొల్లూరి సత్యనారాయణ (చిన్న) ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డైమండ్ కజ్జాయం విజయలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి మాట్లాడుతూ పెడనలో వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన ప్రారంభం రోజే కేసిజిఎఫ్ గా అప్ గ్రేడ్ అయి కృష్ణాజిల్లాలో రికార్డు సృష్టించి అతి తక్కువ కాలంలో సేవా రంగంలో కళా రంగంలో ఆధ్యాత్మిక రంగంలో అనేక కార్యక్రమాలు చేస్తూ దూసుకుపోతున్నారని కొమ్మూరి విజయదుర్గను ప్రశంసించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కజ్జాయం విజయలక్ష్మి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు సూచించిన డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలన్నీ నిర్వహించి విజయవంతం చేసిన కొమ్మూరి విజయదుర్గను దుశ్శాలువ తో సత్కరించి అభినందించారు. డాన్ టు డస్క్ సేవా కార్యక్రమంలో భాగంగా భాగంగా కుంకేపుడికి చెందిన ఆదర్శ రైతు కాగిత వీరయ్య ను వస్త్ర కిరీటం దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పారా కొడవలి తో పాటు నూతన



వస్త్రాలు అందజేశారు. బస్టాండు సెంటర్లో చెప్పులు కుట్టే వారికి నీడ కోసం గొడుగు ని అందజేశారు. స్థానిక ఎం పీ పీ (బంగ్లా) స్కూల్ లో బాల బాలికలు100 మందికి నోట్ బుక్స్ అందజేశారు. గుడివాడ రోడ్డులో పి హెచ్ సి దగ్గర నివసించే పేద కుటుంబాలకు వాటర్ ట్యాంక్ అందజేశారు. స్థానిక వాసవి క్షేత్రంలోని గోశాలకు గోవులకు ఉపయోగపడే గరిక స్తంభాన్ని అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు వికలాంగులకు ఉచితంగా కిట్ ఇచ్చే కార్యక్రమానికి 1500 రూపాయలు వాసవి గ్లోబల్ కు 10 సభ్యత్వాలు 3లు మూడు ఐకాన్ రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని ప్రధాన ఇంటర్నేషనల్ జవాజి మాధవి తెలియజేశారు. ఈ సందర్భంగా కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ మాట్లాడుతూ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన సంస్థ ప్రారంభం నుంచి మేము చేపట్టిన ప్రతి కార్యక్రమానికి తమ అమూల్యమైన సహాయ సహకారాలు అందిస్తున్న ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వాసవి క్లబ్ గెస్ట్ ఆఫ్ హానర్ ఐపిసి శ్రీకాకుళపు రేణుక రాణి రీజియన్ చైర్మన్ వేముల శిరీష రీజియన్ సెక్రెటరీ అన్నం అశోక్ కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కొమ్మూరి చంద్రశేఖర్ గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత, కొల్లూరి పద్మ, తమ్మన సుశీల, కొల్లూరి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం ప్రతీ ఒక్కరికీ గర్వకారణము..జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 21**

పార్టీ సిద్ధాంతాలూ , తన భావజాలం నచ్చి సమాజహితం కోసం నిస్వార్థంగా తనతో ప్రయాణం చేస్తున్న కార్యకర్తలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కన్నబిడ్డల్లా చూసుకుంటారని పార్టీ రాష్ట్ర నాయకులు నాయబ్ కమాల్ , మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వం కట్టిన వారికీ ఆదివారం శ్రీనివాసరావుతోటలో కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీకి లేని విధంగా పార్టీ సభ్యత్వంపాటూ భీమా సౌకర్యం కూడా కల్పించిన ఏకైక పార్టీ జనసేన అని అన్నారు. దేశం పట్ల భక్తి , సమాజం పట్ల బాధ్యత, ప్రజలపై ప్రేమ కలిగి భవిష్యత్ తరాల బంగారు భవిత కోసం తనను తాను అంకితం చేసుకున్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పురుడుపోసుకున్న జనసేన పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం ప్రతీ ఒక్కరికీ గర్వకారణమని వారు పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ మేథోమధనం నుంచి ఏర్పడ్డ జనసేన సిద్ధాంతాలు ప్రజల్ని ఎంతగానో ఆలోచింప చేస్తున్నాయన్నారు. ఒక మూసలో కొట్టుకుపోతున్న రాజకీయాల్లో సమూల మార్పు తీసుకురావాలని మొదలైన జనసేన ప్రస్థానం నేడు దేశ రాజకీయాల్లోనూ తన ప్రభావాన్ని చూపించటం తెలుగుజాతికి గర్వకారణమని నాయబ్ కమాల్ , రోశయ్య వ్యాఖ్యానించారు. నీతి , నిజాయితీ, నిబద్ధతలకు నిలువెత్తు రూపమైన పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని పత్తిపాడు సమన్వయ కర్త కొర్రపాటి నాగేశ్వరావు కొనియాడారు. దేశంలో ఏ పార్టీలో లేని విధంగా పార్టీ సభ్యత్వ నమోదుతో ఐదు లక్షల ప్రమాద భీమా పాలసీని తెచ్చిన పార్టీ ఒక్క జనసేనదేనంటూ కొర్రపాటి నాగేశ్వరావు అన్నారు. కార్యక్రమంలో మెహబూబ్ బాషా , నాజర్ వలి , మిరియాల వెంకట్ , దళ వాయి భార్గవ్ , నండూరి స్వామి , స్టూడియో బాలాజీ , తాడివాక రమణ , వడ్డే సుబ్బారావు , శెట్టి శ్రీను , హఫీజ్ , సవరం రాజ్యలక్ష్మి, షంషేర్, బద్రిశెట్టి రాంబాబు , జక్కా రాఘవులు , అడపా రామకృష్ణ, నీలకంఠం , గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి కావస్తున్న సర్ఫస్ చప్టా వంతెన



**భట్టిప్రోలు, పెన్ పవర్, జూన్ 22**

గత సంవత్సరం కూలిపోయిన సర్ఫ్ లెస్ చప్టా స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ 11 కోట్ల నిధులతో నూతన చప్టా వంతెనను యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావస్తున్నది.రానున్న ఖరీఫ్ సీజన్ కు ముందుగానే సాగునీరు అందించే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారులు,కాంట్రాక్టర్ లు కృషి చేస్తున్నట్లు తెలియ వచ్చింది. దీంతో రేపల్లె,భట్టిప్రోలు నగరం,చెరుకుపల్లి మండలాల పరిధిలోని రైతులకు సాగునీరు వరినారులు పోసుకునే సమయానికి అందుతాయని ఆశ భాగం చేస్తున్నారు.ఏది ఏమైనా ప్రభుత్వం సూచనల మేర అధికారులు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చే ప్రారంభోత్సవం చేసేందుకు పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలియ వచ్చింది. దీంతో ఈ ప్రాంత రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# వేటపాలెం వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

## డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను వినియోగించుకోండి

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 22**

వేటపాలెం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు వాసవి క్లబ్ మరియు వనితా వైష్ణవి ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ కార్యక్రమంలో భాగంగా లో వివిధ రకాల సేవా కార్యక్రమాలు షుగర్ వైద్య శిబిరం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, మానసిక వికలాంగులకు కిట్లు, సిమెంట్ బల్ల , మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు . శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వారి సహకారంతో షుగర్ వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గవర్నర్ అన్నం సాయి సునీత, కోఆర్డినేటర్ చందా వెంకట స్వామి మాట్లాడుతూ వాసవి క్లబ్ తరఫున ఈ ఒక్కరోజు దేశవ్యాప్తంగా ఉన్న 1600ల వాసవి క్లబ్ ల ద్వారా 45 కోట్ల రూపాయలు సేవా కార్యక్రమానికి వినియోగిస్తున్నారని, వేటపాలెం వాసవి క్లబ్ మరియు





వనిత క్లబ్ ప్రతినిధులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. షుగర్ ఉన్నవారు తప్పనిసరిగా ఆహార నియమాలు పాటిస్తూ ,వ్యాయామం చేస్తూ ఉండాలని, సంవత్సరానికి ఒకసారి గుండె ,కళ్ళు, కిడ్నీ పరీక్షలు చేయించుకుంటూ క్రమం తప్పకుండా మందులు వాడాలని , తెల్ల కార్డు ఉన్నవారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కిడ్నీ, జనరల్ , చెవి ,ముక్కు గొంతు మరియు ఎముకల ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నామని తెలిపిన షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ చిమటా దివ్య ఈ వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా గవర్నర్ అన్నం సాయి సునీత, కోఆర్డినేటర్ చందా వెంకట స్వామి, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు ,చక్క ఇందుమతి, తాత సుజాత, ప్రెసిడెంట్ శ్రీరామ్ బాబ్జీ, సతులూరి వెంకట రమేష్, మువ్వల కోటేశ్వర రావు, వనితా వైష్ణవి ప్రెసిడెంట్ నూకల సీత మహా లక్ష్మీ , చుండూరు రాజ్య లక్ష్మీ,పోలిశెట్టి వంశీ ప్రియ,రామ లింగేశ్వర రావు, పవన్ కుమార్, గోవర్ధన్, ప్రసాద్, రమేష్ మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ - జూన్ 22**

కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ హజరత్ అహ్మద్ - దిల్ షాద్ దంపతుల కుమార్తె వివాహ కార్యక్రమం కావలి పట్టణంలోని కృష్ణం రాజేశ్వరమ్మ టౌన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శారీరక ధృడత్వం క్రీడలతోనే సాధ్యం

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు -ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి.





**కావలి పెన్ పవర్ - జూన్ 22**

శారీరక ధృఢత్వం క్రీడలతోనే సాధ్యమని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలిలోని బృందావనం కళ్యాణ మండపంలో ఆదివారం 'మిస్టర్ సింహపురి స్టీల్ మెన్ బాడీబిల్డింగ్ ఛాంపియన్ షిప్ 2025' రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులగా స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, డి.ఎస్.పి శ్రీధర్, ఇండియన్ బాడీ బిల్డర్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ స్వామి రమేష్ కుమార్, ఆంధ్ర బాడీ బిల్డర్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ బాడీ బిల్డింగ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ వారు హాజరైయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ఉమెన్ మోడల్ ఫిట్నెస్ ఏషియన్ గోల్డ్ మెడలిస్ట్ సంజన (ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్), అర్జున్ అవార్డు గ్రహీత నేషనల్ భాస్కరన్ పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 150 మంది క్రీడాకారులు 10 విభాగాలలో పోటీ పడ్డారు. విజేతలకు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి, ఎంపీ మస్తాన్ రావు లు బహుమతులను అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడలపై మక్కువ పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కావలిలో తన మామ ఆశయాలను కొనసాగిస్తూ కావలి ఖ్యాతిని ఇండియా స్థాయిలో పేరు తీసుకువచ్చాలా కృషి చేస్తున్న జగన్ కు ధన్యవాదా లు తెలిపారు.

# కాట్రపల్లి గ్రామంలో యంజియమ్ ఉచిత వైద్య శిబిరం





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూన్ 22**

కేవీబీ పురం మండలం కాట్రపల్లి గ్రామంలో ఆదివారం యంజియమ్ హాస్పిటల్స్ మరియు భాజపా రాష్ట్ర మీడియా కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కాట్రపల్లి మరియు చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి యంజియమ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి యంజియమ్ హాస్పిటల్స్ వారు అవసరమైన పరీక్షలు ఉచితంగానే చేసారు. పరీక్షల అనంతరం మందులు కూడా ఉచితంగానే అందజేశారు. కాట్రపల్లి గ్రామంలో ఈ కార్యక్రమంలో యంజియమ్ హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి మరియు చుట్టుపక్క మండలాలకు 24 గంటలు డాక్టర్ లు అందుబాటులో ఉంటూ అన్ని అత్యాధునిక సౌకర్యాలతో ఎన్టీఆర్ వైద్య సేవ మరియు అన్ని రకాల ఇన్సూరెన్సు సేవలు అందుబాటులో వున్న హాస్పిటల్ యంజియమ్ హాస్పిటల్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంజియమ్ డాక్టర్ లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 'సుపరిపాలన స్వర్ణాంధ్ర' విజయోత్సవ సభ.. ప్రజల ఆశీర్వాద సభ : ప్రత్తిపాటి

**స్వార్థం...కుట్ర, కుతంత్రాలతో ప్రజాప్రభుత్వాన్ని అస్థిరపరచాలనుకునేవారు కళ్లలో నిప్పులు పోసుకునేలా ప్రజలు బహిరంగసభను జయప్రదం చేయాలి :ప్రత్తిపాటి.**

**ఆనాడు బాబాయ్ హత్య ...నేడు అమాయకుల జీవితాలు.. ఎవరైనా వారి వికృత రాజకీయక్రీడలో పావులే : ప్రత్తిపాటి.**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 22:**

అమరావతిలో నేడుజరగనున్న 'సుపరిపాలన స్వర్ణాంధ్ర' విజయోత్సవసభను ప్రజలు విజయవంతం చేయాలి. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. గిన్నిస్ రికార్డులతో పాటు పలు ప్రపంచ రికార్డులు సాధించిన యోగాంధ్ర భారీ విజయానికి ప్రజలే కారణం. అటువంటి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనా సందర్భం.. ప్రతి ఒక్కరూ సంతోషించాల్సిన విషయమే. రాజధానిలో జరిగే సుపరిపాలన సభ ప్రజల ఆశీర్వాద సభ. ఓటనే ఆయుధంతో రాక్షసపాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడిన ప్రతి ఒక్కరూ కూటమిప్రభుత్వానికి తమ మద్ధతు తెలపాలి. సభకు వచ్చిన ప్రజానీకాన్ని చూసి, స్వార్థం...కుట్ర, కుతంత్రాలతో ప్రజాప్రభుత్వాన్ని అస్థిరపరచాలనుకునేవారు కళ్లలో నిప్పులు పోసుకోవాలి.

**ఎవరైనా వారి వికృత రాజకీయక్రీడలో పావులే**

ప్రజల ప్రాణాల్ని పూచికపుల్లల్లా చూస్తున్నవారి నిజస్వరూపాన్ని అర్థం చేసుకోవాలి. కళ్లల్లో కపట ప్రేమచూపుతూ...కడుపులో కత్తులు పెట్టుకొని తమమధ్య తిరిగే కల్తీ నాయకుల వేషాలు ఇప్పటికైనా గ్రహించాలని కోరుతున్నా. పరామర్శలపేరుతో సొంతకార్యకర్తల్ని బలిపెట్టడానికి సిద్ధమైనవారు ఎంతకైనా తెగిస్తారని అందరూ తెలుసుకోవాలి. ఆనాడు బాబాయ్ హత్య ...నేడు అమాయకుల జీవితాలు. ఎవరైనా సరే వారి వికృత రాజకీయ క్రీడలో పావులే. అలాంటి వారి దుష్ట రాజకీయాలు ప్రజల శాంతిభద్రతలు, రాష్ట్ర క్షేమానికి ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు పాలనలో సాగవు." అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# మాజీ సీఎం జగన్ వ్యవహారశైలి ప్రజాస్వామ్యానికి ప్రమాదం

## శ్రీ కాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షుడు జి. విజయకుమార్



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూన్ 21**

వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, ఏపిలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తేలా మాజీ సీఎం వివాదాస్పద యాత్రలు చేస్తున్నారని శ్రీ కాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షుడు జి. విజయకుమార్ ఆరోపించారు. ఆదివారం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాజకీయాల్లో హింసకు స్థానం లేదన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజిక వర్గాన్ని వేధించి ఇతర వర్గాలకు దూరం చేసి, నేడు కమ్మ వారి పై ప్రేమ వలకబోసినా రాష్ట్రంలోని ప్రజలెవ్వరు నమ్మరన్నారు. ఎపిలో కక్ష్య పురిత రాజకీయాలను తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపేక్షించరన్నారు. గతంలో హెలికాప్టర్ చెడిపోయిందని నాటకాలు అడడం ద్వారా వేరే మార్గంలో వెళ్ళి వివాదాస్పదం చేశారని, పొగాకు రైతుల పరామర్శకు అనుమతి తీసుకుని అక్కడకు వేలాది మందిని తరలించి శాంతి భద్రతల సమస్యగా మార్చి వివాదాస్పదం చేశారని, జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతాడని సత్తెనపల్లిలో బెట్టింగులో డబ్బులు పెట్టి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి ఇద్దరి మరణానికి కారణమయ్యారని ఆరోపించారు. వారిని కనీసం పరామర్శించకుండా వెళ్ళిపోయి మానవత్వాన్ని మంటకలిపారని నిప్పులు చెరిగారు. వైసీపీ అధికారంలోకి వస్తే గంగమ్మకు బలి ఇచ్చిన విధంగా రప్పారప్పా నరుకుతాం అన్నట్టు ప్రదర్శించిన ప్లెకీ విషయాన్ని పాత్రికేయుల సమావేశంలో పాత్రికేయుల జగన్ దృష్టికి తీసుకువెళ్లిన దాన్ని సమర్ధించే లాగా మాట్లాడడం ఆయన ఫ్యాక్షన్ రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. రాజారెడ్డి ఆలోచనతో రాజకీయాలు చేస్తే రాష్ట్రంలో ప్రజలు సమర్ధించరని హితవు పలికారు. గంజాయి, సారా బ్యాచులతో రాజకీయాలు చేస్తే విలువలు విశ్వసనీత ఉండదని పేర్కొన్నారు. వైసిపి నాయకుల తాటాకు చప్పులకు భయపడేది లేదని, తెలుగుదేశం పార్టీ, కార్యకర్తలు క్రమశిక్షణతో మెలుగుతున్నారని, కార్యకర్తలు మౌనాన్ని చేతగానితనంగా భావించ వద్దని హెచ్చరించారు. ఇదే పద్ధతిలో ముందుకు సాగితే వైసిపీ పార్టీని అందరూ వీడి ఆఖరుకి పార్టీలో నీవు ఒక్కడివే మిగిలిపోతావని జి. విజయకుమార్ హెచ్చరించారు.

# ఓలేటి నాగేశ్వరరావు, ఖాదర్ భాషా చిత్రపటాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యులు





**కావలి పెన్ పవర్ జూన్ 22**

కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఆదివారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి, కావలి వాసి షేక్ ఖాదర్ భాషా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా ఖాదర్ బాషా చిత్ర పటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కావలి పట్టణంలో వివిధ పత్రికల్లో విలేకరిగా 40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వార్త సీనియర్ జర్నలిస్ట్, ఆర్యవైశ్య నాయకులు ఓలేటి నాగేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తో కలిసి నాగేశ్వరావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగేశ్వరావు కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులు, దివ్యాంగులకు 5 రోజుల ముందే రేషన్: తహాశీల్దారు మేకా శ్రీనివాసరావు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 22**



వృద్ధులు, దివ్యాంగులకు ఐదు రోజుల ముందే ఇండ్ల దగ్గరకు తీసుకువెళ్లి రేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మండలంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణ డీలర్లకు తాసిల్దార్ మేకా శ్రీనివాసరావు తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జులైలో ఇవ్వాల్సిన రేషనును జూన్ 26వ తేదీ నుంచి డీలర్ల ద్వారా వృద్ధులు, వికలాంగులకు వారి ఇంటి వద్దనే అందించనున్నట్లు చేప్పారు.రేషన్ సంస్కరణల్లో భాగంగా ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీలోపు వృద్ధులు, దివ్యాంగులకు ఇండ్ల వద్ద రేషన్ అందించాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.గిరిజన ప్రాంతాల్లో ఉండే వారికి సరకులను అందించడంలో డీలర్లు చొరవ చూపించాలన్నారు. సమావేశంలో పలువు డీలర్లు,వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ...



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 21**

మహిళల ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని కాపు కల్యాణ మండపంలో ఆదివారం టీడీపీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఎస్సై బట్టా ప్రసాద్ యాదవ్, కోటేశ్వరమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వయంవృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అనేక ఉపాధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకుని బట్టా ప్రసాద్, కోటేశ్వరమ్మ దంపతులు 35 మందికి కుట్టుమిషన్లు అందించడం గొప్ప విషయమన్నారు. కుట్టుమిషన్లు అందుకున్న మహిళలు వీటిని సద్వినియోగం చేసుకుని కుటుంబానికి వెన్నుదన్నుగా నిలవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ ఇప్పటికే 80 శాతం అమలు చేశామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏడాది కాలంలో కనీవినీ ఎరుగని ప్రగతికి బాటలు వేశామని, ఇది కూటమి ప్రభుత్వ ఘనత అని చెప్పారు. మహిళల అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి బాటలు పరిచింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి, వారి జీవనోపాధుల మెరుగుదలకు బీజం వేశారని తెలిపారు. ఇప్పుడు డ్వాక్రా సంఘాల ద్వారా లక్షల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, తాళ్ల వెంకటేష్ యాదవ్, జాగర్లమూడి శ్రీనివాస్, ఇర్రి సాయి, బట్టా కోటేశ్వరమ్మ, అల్లం బాజీ, జ్యోతుల జస్వంత్, బట్టా రాజా, జడ సురేష్, మాదాసు శేఖర్, ఐలా శ్రీనివాస్, కొలగాని సుబ్బారావు, గాలి సతీష్, కందుకూరి వెంకట్, కురాకుల ప్రభాకర్, కోటా పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, షైక్ రియాజ్, సయ్యద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకులపై పోలీసు దాష్టీకానికి నిరసనగా ఈనెల 28న చలో తెనాలి

### :కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలు ఆవిష్కరించిన దళిత నాయకులు



**కందుకూరు పెన్ పవర్, జూన్ 22**

తెనాలిలో దళిత ముస్లిం యువకులపై దాడి చేసిన పోలీస్ సిఐలు రాములు నాయక్, రమేష్ బాబులను అరెస్టు చేయాలని డిమాండ్ తో ఈనెల 28న చలో తెనాలి కార్యక్రమం జరుగుతుందని చలో తెనాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ గత నెలలో తెనాలి అయితనగర్ కు చెందిన దళిత ముస్లిం యువకులను రౌడీల పేరుతో తెనాలి 2 టౌన్ సీఐ గ్రాములు నాయక్ 3 టౌన్ సిఐ రమేష్ బాబులు నడిరోడ్డుపై తాలిబన్ తరహా కిరాతక ఖాకీ లాఠీలతో హింసించారన్నారు. నేరాలకు న్యాయస్థానాలు శిక్షలు విధించాలి కానీ పోలీసులకు శిక్షించే అధికారం లేదన్నారు. పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి కోర్టులో నిరూపించి శిక్షలు వేయించాలే కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే అధికారం పోలీసులకు లేదన్నారు. బాపట్ల జిల్లా రేనంగి వరం పోలీస్ స్టేషన్లో దళితుడు గొల్లమూడి తిరుపాలును పోలీస్ స్టేషన్లో కొట్టిన రేనంగి ఎస్సై బలగాని జగన్మోహన్రావుకు మరో హెడ్ కానిస్టేబుల్ కాసా కిరణ్ కుమార్ లకు గత సంవత్సరం ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టులో మూడు సంవత్సరముల జైలు శిక్ష విధించిందన్నారు. ఎస్సీ నెంబర్ (20/2017 జడ్జిమెంట్ ఫిబ్రవరి 26 వ తేదీ 2024 వ సంవత్సరం) పోలీసులకు కొట్టే హక్కు ఉంటే ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టు ఎస్సై హెడ్ కానిస్టేబుల్ లకు శిక్ష ఎందుకు వేసిందన్నారు. గత ప్రభుత్వంలో రఘురామ కృష్ణరాజును సి బి సి ఐ డి విచారణలో రహస్యంగా ఆఫీసులో పోలీసులు కొట్టారని ప్రస్తుత ప్రభుత్వం విచారణ జరిపి ఇప్పుడు కేసు నమోదు చేసి ఎందుకు విచారణ జరుపుతుందన్నారు. డీజీపీ కావలసిన దళితుడైన పివి సునీల్ కుమార్ ను ఎందుకు సస్పెండ్ చేసిందన్నారు. రఘురామకృష్ణరాజును విచారణలో భాగంగా పోలీసులు కొడితే డిజిపి స్థాయి అధికారి దళితుడైన సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయడం తెలుగుదేశం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనం అన్నారు. పోలీసులు కొడితే తప్పేమిటి నేరానికి కులం మతం ఉండదు అన్న హోం మంత్రి, రాజ్యాంగ నిపుణురాలు వ్యాఖ్యలు అని అన్నారు. ఇటీవల కర్నూలు జిల్లా ఆదోనిలో కూటమి ప్రభుత్వ ఏడాది సంబరాలలో బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి మాదిగ కులానికి చెందిన సర్పంచిని వేదిక మీదకు పిలవకుండా క్రిస్టియన్ అని అవమానించడం తెలుగుదేశం పార్టీకి చెందిన రాష్ట్ర మహిళ నాయకురాలు సర్పంచి ఎస్సీ అని చెప్పి అవమానించడం వేదిక పైకి పిలవకపోవడం కులం మతం వలనేనని హోం మంత్రి తెలుసుకోవాలన్నారు. రెండు నెలల క్రితం ఒంగోలులో తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ రౌడీ షీటర్ వీరయ్య చౌదరి హత్య జరిగితే హుటా హుటిన అర్ధరాత్రి హోం మంత్రి అనిత ఎందుకు వచ్చారన్నారు. తెనాలి రౌడీ గంజాయి బ్యాచ్ అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా మాజీ రౌడీ షీటర్ వీరయ్య చౌదరి అంత్య క్రియలకి ప్రభుత్వ హెలికాప్టర్లో రావటం వెనక రహస్యం ఏమిటి అన్నారు. నేరానికి కూడా కులం మతం ఉంటుందన అగ్రకుల నేరస్తులకు పై ఉన్న ప్రేమ దళిత కుల నిందితులపై ప్రభుత్వానికి ఉండదన్నారు. కావున పోలీస్ దాష్టీకానికి హోం మంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 28వ తేదీన తెనాలిలో జయప్రదం చేయవలసినదిగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర జేఏసీ గౌరవ అధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, కందుకూరు డివిజన్ మాల ఉద్యోగుల సంఘం మరియు మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు లింగా బత్తిన బ్రహ్మయ్య, దారా అంజయ్య కట్టా రమేష్, దమ్ము థామస్, పర్రె శ్రీనివాసులు, రిటైర్డ్ డిఈఈ చెక్క సింగయ్య, పంది కోటేశ్వరరావు, దాసరి మల్లికార్జున, ఆర్టీసీ ఆదినారాయణ, కోచింగ్ సెంటర్ రమణ, కాంపౌండర్ కోటేశ్వరరావు మెండెం మాల్యాద్రి మీసేవ మల్లికార్జున తదితరులున్నారు.

# ఇతరులకు మనం ఆదర్శంగా నిలవాలి


- ఒంగోలు శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు
- 4కే కాన్సెప్ట్ తో కమ్మ సంఘం కార్యక్రమాలు
- ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ
- 100 మంది పేద విద్యార్థులకు రూ. 25 లక్షలు స్కాలర్షిప్ ల పంపిణీ
- అట్టహాసంగా ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 22**











ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా వంతులైన 100 మంది పేద విద్యార్థులకు 25 లక్షల రూపాయలను ఉపకార వేతనాలుగా అందించడం అభినందనీయమని ఒంగోలు శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మండవ మురళీకృష్ణ నేతృత్వంలో

ఏర్పాటుచేసిన ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సంపాదించిన దానిలో కొంతైనా సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చించడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలువగలుగుతామని దామచర్ల వివరించారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో తక్కువ వ్యవధిలోనే భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణతో పాటు కార్యవర్గ ప్రతినిధులను, దాతలను దామచర్ల అభినందించారు. డి జె ఆర్ ట్రస్టు ద్వారా తన కుమార్తెలు ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆరు నుండి పదవ తరగతి వరకు ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు వివరించారు. 500 మంది పేద విద్యార్థులకు ఉత్తమమైన విద్యను తమ ట్రస్టు ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం నిర్వాహకులు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ను ఘనంగా సన్మానించారు.

మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో కమ్మ కుల కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సంఘం కే4 కాన్సెప్ట్ తో పనిచేస్తుందన్నారు. కె4 అంటే 1. విద్య,2. వైద్యం, 3. ఉపాధి 4 క్రీడలు అయితే ప్రధానంగా చదువుకు పేదరికం అడ్డు కాకూడదు అని పనిచేస్తున్నామని పేర్కొన్నారు. పూర్వం నుండి కూడా కమ్మ కులం వారు మనతో పాటు ఇతర కులాలు కూడా అభివృద్ధి చెందాలని మంచి దృక్పథం కలిగి ఉండేవారని దానిని కొనసాగింపుగానే కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో 70:30 నిష్పత్తితో సహాయం చేస్తున్నామని చెప్పారు. అందరి సహకారంతో ప్రకాశం జిల్లాలో మొట్టమొదటిసారిగా ఒకేరోజు 25 లక్షల రూపాయల స్కాలర్షిప్స్ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ప్రోత్సాహకంగా అందిస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం స్థాపించి నేటికీ ఎనిమిది నెలలు అయిందని సంఘ సభ్యులతోపాటు అందరి సహకారంతో ఎన్నో కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. గతంలో మన ప్రకాశం జిల్లాలో వివిధ పేర్లతో ఎన్నో కమ్మ సంఘాలు పనిచేశాయని వాటిలో కొన్ని విజయవంతంగా నడుస్తున్నాయని, మరికొన్ని సక్రమంగా నడవడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మన కులం మీద ఎన్నో దుష్ప్రచారాలు చేశారని, కులంలో ఉన్నత స్థానంలో ఉంటే వారిని ఏ విధంగా అణగదొక్కలా అని ఆలోచించి వ్యాపార,ఉన్నత ఉద్యోగులపై కక్ష సాధిపులకు పాల్పడిందని, ఇటువంటివి భవిష్యత్తులో ఎదురు కాకూడదన్న ఒకే ఒక్క ఉద్దేశంతో మన కుల పెద్దల సూచనల మేరకు మురళీకృష్ణ అయితే సమర్థవంతంగా ఇలాంటి సమస్యలను సానుకూల ధృక్పదంతో పరిష్కరించుకుంటూ ముందుకు వెళతాడని నాపై అపార నమ్మకం ఉంచి నన్ను ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారని మురళీకృష్ణ అన్నారు.అనతి కాలంలోనే రాష్ట్ర కమ్మ ప్రముఖులు మన ప్రకాశం జిల్లా కమ్మ సంఘం సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్టు చైర్మన్ గా నాకు బాధ్యతలు అప్పగించారని వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని మురళీకృష్ణ పేర్కొన్నారు. ఎప్పుడైతే మనం మన కులం తో పాటు ఇతరుల కు కూడా సహాయ చేసినప్పుడే మన్ననలు పొందగలమని మండవ స్పష్టం చేశారు.స్కాలర్షిప్స్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు, డోనర్స్ క్లబ్ సభ్యులకు, కమ్మ కుటుంబ సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక స్వాగతం అభినందనలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన దాతలు వారు చేసిన సహాయాన్ని సభా వేదికపై ప్రకటించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరి సత్యనారాయణ, సినీ నటుడు ఆది, సూరపనేని స్వరూప రాణి మండలపు జగదీష్ గుమ్మడి రామకృష్ణ, అనుమోలు వెంకయ్య చౌదరి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, చిడిపోతే వెంకటేశ్వర్లు, ఆలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ రఘు, నాగబోయిన భాస్కరరావు, మండవ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# నేరేడులో పోషకాలు మెండు...!

### నేరేడు విరివిగా సాగు చేస్తున్న రైతులు
### అధిక లాభాలు పొందుతున్న రైతులు
### కిలో రూ.200లకు విక్రయం

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జూన్ 22**



వర్షాకాలంలో వచ్చే పండ్లలో నేరేడు పండు ఒకటి. కాయ నల్లగా ఉన్నా దీనిలోని పోషకాలు మెండని చెప్పాలి. నేరేడులో జీర్ణక్రియను క్రమబద్ధీకరించడంతో పాటు సుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దివ్యౌషధంగా పనిచేస్తుంది. అందాన్ని పెంపొందించే గుణాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అంతే కాదు మనిషికి శరీరంలో రక్తకణాలు పెంపొందించడానికి అవసరమైన హిమోగ్లోబిన్ సైతం అధికంగా లభిస్తుంది. అధిక రక్తపోటు వంటి వారికి కూడా నేరేడు పండు మెడిసిన్ పనిచేస్తుంది. ఇంతటి గుణాలున్నా నేరేడు పండును మనం రుచి చూసి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం మరి.. నాడు పట్టణాలకే పరిమితమైన అలనేరేడు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి తోపుడు బండ్లపై విక్రయిస్తున్నారు. అర కిలో రూ.100లు ధర పలుకుతుంది. ఆ ధరకు కొనుగోలు చేయలేని వారు 20 నుంచి 30 రూపాయలకు కొనుగోలు చేసి, రుచి చూస్తున్నారు. అలనేరేడు పండులో పోషకాలు మెండుగా ఉన్నాయని వైద్యులు సైతం చెప్పడంతో కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు పట్టణాల్లో కనిపించే అలనేరేడు నేడు. గ్రామాల్లోనూ చిరు వ్యాపారులు తోపుడు బండ్లపై తెచ్చి విక్రయిస్తున్నారు.

సీజనల్గా వచ్చే పండ్లలో నేరేడు పండు ఒకటి. వర్షాకాలం ప్రవేశించినప్పుడు మాత్రమే నేరేడు పండు లభిస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో విరివిగా దర్శనమిస్తోంది. ఇవి తీపిగా ఉండకపోవడంతో ఎక్కువ మంది తినడానికి మక్కువ చూపరు. ఇష్టం ఉన్నా లేకపోయినా నేరేడు పండును తినడం వల్ల ఎన్నో మంచి ఉపయోగాలు ఉన్నాయి. ఇందులో సీ. విటమిన్ లభిస్తుంది. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వర్షాకాలంలో వచ్చే అనేక రోగాలను తట్టుకునే శక్తిని ఇది ఇస్తుంది. నేరేడు పండ్లలో ఇనుము(ఐరన్) పుష్కలంగా లభిస్తుంది. శరీరానికి ఎంతో అవసరమైన హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచడానికి ఉపకరిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేయడంలోనూ దీని పాత్ర అధికం, వీటిని తినడం వల్ల సమస్యలు దూరమువుతాయి. ఆహారం బాగా జీర్ణమవుతుంది. జీవక్రియల రేటు మెరుగుపడుతుంది. మధుమేహం ఉన్న వారికి నేరేడు పండు దివ్యౌషధం. దీనిని రోజూ తింటే రక్తంలో చక్కెర శాతం క్రమబద్ధమవుతుంది. తరచూ దాహం వేయడం, మూత్రానికి పోవడం వంటి సమస్యలను అదుపులో ఉంచుతుంది. ఇది మంచి యాంటిబయాటిక్గా పనిచేస్తుంది. అధిక రక్తపోటుకు గురి కాకుండా చూస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అందాన్ని పెంచడంలోనూ దీని పాత్ర అధికమే, దీనిని తరచూ తినడం వల్ల చర్మంపై ముడతలు పడవు. వృద్ధాప్య ఛాయలు కూడా త్వరగా రావు. ఈ పండ్లు తినడం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకుంది. నేరేడు పండు తినడం వల్ల లాభాలు నేరేడులోని ప్యాంక్రియాస్ ఇన్సులిన్ హార్మోన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. గింజల్లో జంబోలిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధి నివారణకు ఉపకరిస్తుంది. గింజలను ఎండబెట్టి పొడి చేసి రోజుకు రెండు సార్లు ఒక స్పూన్ భోజనంతో పాటు తీసుకోవడం వల్ల మధుమేహ వ్యాధిపై చక్కని ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ చెట్టు బెరడును నలగ్గొట్టి వేడి నీళ్లలో నానబెట్టి కషాయం చేసుకుని దానిలో తేనె కలుపుకుని తాగితే రక్తస్రావం తగ్గిపోతుంది.చెవుల్లో నుంచి చీము కారడం వల్ల బాధపడే వారికి ఇది చాలా మంచి మందు. ఆకులూ, పండ్లను దంచి రసం తీసి కొద్దిగా వేడి చేసి రెండు చెవుల్లో రెండు చుక్కలు వేసుకోవాలి. తొందరగా ఉపశమనం కలుగుతుంది. వైట్ డిశ్చార్జ్ బాధపడే వారు. ఈ చెట్టు వేర్లను దంచి ముద్ద చేసి బియ్యం కడిగిన నీళ్లలో కలిపి తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చు.

**నేరేడు పండు - ఆరోగ్య ప్రయోజనాలు :...** ఎర్ర రక్త కణాలు వృద్ధి చెంది ఆరోగ్యంగా ఉండటానికి నేరేడు పండు ఉపయోగపడుతుంది, సుగర్ పేషెంట్లకు ఎంతగానో ఉపకరిస్తుంది. మూత్ర సమస్యలు, కిడ్నీలో రాళ్లు ఉన్న వాళ్ళు ఈ పండు తింటే ఉపశమనం ఉంటుంది. గర్భిణీ తింటే తల్లికి, బిడ్డకు మంచిది. మెదడును చురుగ్గా ఉంచడానికి, హార్ట్ బీట్ సరిగా ఉంచడానికి నేరేడు పండు ఔషధంలా పనిచేస్తుంది. నేరేడులో విటమిన్-సీ పుష్కలంగా లభిస్తుంది. కంటి సమస్యలు, నొప్పులను నివారించడంలో సహాయపడుతుంది. కాల్షియం, పొటాషియం, ఐరన్, విటమిన్-సీ అధిక మోతాదులో ఉంటాయి. దీనివల్ల వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది. ఎముకలకు బలాన్ని చేకూరుస్తుంది. ఈ పండు ఆకుల్ని దంచి కషాయంగా కాచి నోట్లో వేసుకుని పుక్కిలిస్తే దంత, చిగుళ్ల సమస్యలు రావు. ఆకు రసంలో పసుపు కలిపి పురుగు కుట్టిన చోట, దద్దుర్లు ఉన్న చోట పూస్తే ఉపశమనం కలుగుతుంది. జిగట విరేచనాలతో బాధపడే వారు రోజుకు 2-3 చెంచాల పండ్ల రసాన్ని ఇవ్వాలి. ఇలా చేస్తే రోగి శక్తితో పాటు పేగుల కదలిక నియంత్రణలో ఉంటాయి, జ్వరంతో ఉన్నప్పుడు ధనియాల రసంలో నేరేడు రసం కలిపి తీసుకుంటే శరీర తాపం తగ్గుతుంది. నేరేడు పండ్ల రసాన్ని నిమ్మరసంతో కలిపి గాయాలున్న చోట పూస్తే త్వరగా మానుతుంది. ఇది మాత్రమే కాదు దీనికి రక్తాన్ని శుద్ధి చేసే శక్తి ఉంది. రైతులు నేరేడు సాగుపై దృష్టి సారించి అధికంగా పండిస్తున్నారు. కిలో సుమారు 200 రూపాయలు మార్కెట్లో ధర పలుకుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో సహజ సిద్ధంగా ఏర్పడిన నేరేడు చెట్లు ప్రస్తుతం ఒక పంటగా దీన్ని విస్తృతంగా పండిస్తున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com